మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 21-07-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 266 పేజీలు : 8 వెల : 1 రూపాయి

ప్రత్యేక హోదాపై హోరెత్తిన రాజ్యసభ

ప్లకార్డ్‌లతో పోడియం వద్ద వైఎస్సార్సీపీ ఎంపీల ఆందోళన

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే సహించం

- విశాఖ ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ
- లోక్ సభలో ప్లకార్డులు ప్రదర్శించి ఎత్తిన గళం

న్యూఢిల్లీ : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే వ్యవహారం బహిర్గత అయినప్పటి నుంచి దానిని పలువిధాల అడ్డుకునే ప్రయత్నాల్ని విశాఖ ఎంపీ ఎం. వి .వి. సత్యనారాయణ చేసిన విషయం [తరువాయి 2లో..

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా హామీ అంశంపై మంగళవారం రాజ్యసభలో కార్యకలాపాలు కొద్దిసేపు స్తంభించిపోయాయి. ఉదయం సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డితోపాటు ప్రతిపక్ష సభ్యులు తాము రూల్ 267 కింద తాము ఇచ్చిన నోటీసును అనుమతించాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ రూల్ 267 కింద ఈరోజు 15 మంది సభ్యులు నోటీసులు ఇచ్చారని అందులో జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలు అనేకం ఉన్నప్పటికీ వాటిని ఇప్పటికిప్పుడు తాను చర్చకు అనుమంతించలేనని అన్నారు. విజయసాయి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అన్నది కూడా జాతీయ ప్రాధాన్యత ఉన్న అంశమే అంటూ దీనిపై చర్చకు మీరు ఎప్పుడు అనుమతిస్తారని ప్రశ్నించారు. చైర్మన్ దీనికి సమాధానం చెబుతూ దీనిపై వాదన వద్దని, ఈ అంశం (ప్రత్యేక హోదా) మీకు (రాష్ట్ర ప్రభుత్వం) కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని జవాబిచ్చారు. దీంతో విజయసాయి రెడ్డితోపాటు వైఎస్సార్సీపీ సభ్యులు ప్లకార్డులు పట్టుకుని పోడియం వద్ద నిరసనకు దిగారు. ఇంతలో సభను సభలో గందరగోళం ఏర్పడటంతో చైర్మన్ సభను గంటపాటు వాయిదా వేశారు.

అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు తిరిగి సభ సమావేశమైన తర్వాత కూడా వైఎస్సార్సీ సభ్యులు ప్లకార్డులు పట్టుకుని పోడియం వద్ద ఆందోళనకు దిగారు. ఈ దశలో బీజేపీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ పియూష్ గోయల్ జోక్యం చేసుకుంటూ విజయసాయి రెడ్డిని ఉద్దేశించి మీరు చాలా సీనియర్ పార్లమెంటేరియన్, పార్లమెంట్ సభా మర్యాదులు బాగా అవగతం చేసుకున్నవారు. కోవిడ్ ఎంతటి విలయం సృష్టిస్తున్నదో మీకు తెలుసు. దేశంలోనే కాదు ప్రపంచంలోనే కోవిడ్ మహమ్మారి యావత్ మానవాళికే సవాలుగా నిలిచింది. ఆ రాష్ట్రం ఈ రాష్ట్రం లేదా ఆ పార్టీ ఈ పార్టీ అని కాదు యావత్తు సమాజం కోవిడ్ బారినపడి అల్లాడుతోంది. అలాంటి అతి ముఖ్యమైన అంశంపై సభ చర్చకు సమాయాత్తమైంది. యావత్ దేశం మనం ఏ చర్చిస్తామోనని [తరువాయి 2లో..

థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

కోవిడ్ నివారణ, వ్యాక్సినేషన్‌పై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

తాడేపల్లి: కోవిడ్ నివారణ, వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సమర్థ నిర్వహణ ద్వారా ఎక్కువ మందికి వ్యాక్సినేషన్ ఇవ్వగలిగామన్నారు. గర్భిణీలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా కొనసాగాలన్నారు. థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. "పీడియాట్రిక్ సూపర్‌కేర్ ఆస్పత్రుల పనులను వేగవంతం చేయాలి. పోలీస్ బెటాలియన్స్‌లో కూడా కోవిడ్‌కేర్ ఎక్విప్‌మెంట్‌తోపాటు వైద్యులను నియమించాలి. కమ్యూనిటీ ఆస్పత్రుల స్థాయివరకు ఆక్సిజన్ బెడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.పీహెచ్‌సీల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉండాలి. సబ్ సెంటర్ల వరకు టెలీమెడిసిన్ సేవలు, ఇంటర్‌నెట్ సౌకర్యం ఉండాలని" సీఎం జగన్ ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన వ్యాక్సిన్ డోసులు [తరువాయి 2లో..

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలే తన మొదటి ప్రాధాన్యత

ఈపీడీసీఎల్ సీఎండీ గా బాధ్యతలు స్వీకరించిన కె.సంతోషరావు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గా కె. సంతోషరావు స్థానిక కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీఎండీగా ఉన్న ఎస్. నాగలక్ష్మి పదోన్నతిపై అనంతపురం కలెక్టరుగా బదిలీ కావడంతో ప్రాజెక్ట్స్ డైరెక్టర్ గా ఉన్న కె. రాజబాపయ్య సీఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు ఇప్పటి వరకు నిర్వర్తించారు. ప్రస్తుతం విజయవాడ ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. సంతోషరావును ఏపీఈపీడీసీఎల్ సీఎండీగా రెండేళ్లపాటు కొనసాగేవిధంగా నియమిస్తూ ఇంధన శాఖ కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన సంతోషరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సీఎండీగా నియమించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తన మొదటి ప్రాధాన్యత అని గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పంపుసెట్లకు 9 గంటల విద్యుత్తును నిరంతరాయంగా పగటిపూట అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక శాఖామాత్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి కి, ఇంధన శాఖ కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

1986 లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఏపీఎస్ఈబీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమితులైన సంతోషరావు 1988లో పాల్వంచ ఏఈగా, 1997లో 220 కెవిఎస్-ఎస్‌లో ఏడీఈగా, 2005లో డీఈ గుంటూరు ఆపరేషన్, 2011లో ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ తిరుపతిలో జనరల్ మేనేజర్ గా సేవలందించారు. తరువాత సూపరింటెండింగ్ ఇంజనీర్ కడప ఆపరేషన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ గుంటూరు ఆపరేషన్, తిరుపతి కార్పొరేట్ ఆఫీస్ లో క్వాలిటీ [తరువాయి 2లో..

వైఎస్సార్‌సీపీలో చేరిన గుంటూరు మాజీ ఎమ్మెల్యే

- జియా ఉద్దీన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



[వార్త 2లో...

విదేశీ విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలి

వర్సిటీ బడ్జెట్, ప్రగతిపై చర్చించిన వర్సిటీ పాలక మండలి సభ్యులు

[వార్త 2లో...

రాత్రి కర్ఫ్యూ పొడిగింపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రాత్రి కర్ఫ్యూను మరో వారం పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొవిడ్ పరిస్థితులపై సమీక్షించిన సీఎం జగన్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాత్రి కర్ఫ్యూ అమల్లో ఉండనుంది. ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. జనసమూహాలపై ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సమర్థ నిర్వహణ ద్వారా ఎక్కువ మందికి టీకాలు ఇవ్వగలిగామని సీఎం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమర్థ నిర్వహణ ద్వారా 11 లక్షల డోసులను ఆదా చేయగలిగామని తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలున్న తల్లులందరికీ వందశాతం వ్యాక్సినేషన్ వేసినట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే వారిలో ఇప్పటివరకు 31,796 మందికి టీకాలు వేశామన్నారు. 45 ఏళ్లు దాటిన వారికి వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే టీచర్లకు [తరువాయి 2లో..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జాన్ వెస్లీ కి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ ఎమ్ఎల్ఏ డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.

16 చిరు వ్యాపారస్తులకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి ధర్నా

100 వైస్సార్సీపీ కార్యకర్తలతో నిరసన

పూర్ణా మార్కెట్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ 39వ వార్డు పరిధి లక్ష్మీ టాకీస్ జంక్షన్ సమీపంలోని ఎంవిడిఎం ఉన్నత పాఠశాల గోడకు ఆనుకొని ఉన్న చిరు వ్యాపారులకు చెందిన దుకాణాలను జీవీఎంసీ సిబ్బంది తొలగించిన కారణంగా వారి జీవనోపాధి కోల్పోయి ఇబ్బంది పడకుండా వారికి అండగా నిలిచి 100వైస్సార్సీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే ధర్నాలో పాల్గొన్నారు. ఈ 16మంది దుకాణదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సృజన ఈ నెల 17న ఎమ్మెల్యే వినతిపత్రం అందజేసి, స్కూల్ గోడను అనుకోని ఆవరణలో 10అడుగుల స్థలంలో షాపులు నిర్మించాలని కోరారు. ఈ షాపులు నిర్మాణం జరిగినంత వరకు వారి కడుపులు కొట్టకుండా, వారి బ్రతుకులు రోడ్డున పడకుండా నిలుపుదల చేయాలని కోరినప్పటికీ జీవీఎంసీ అధికారులు ఎమ్మెల్యే డిక్కరించటం బాధాకరం.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కొల్లి సింహాచలం, జానకీరామ్,అలుపన కనకరెడ్డి, మాణిక్యాలరావు, మాసిపోగు రాజు, ముజేబుఖాన్, సత్యనారాయణ, ఆది విష్ణు, మీసాల అశోక్, శ్రావణ్, ఊర్వశి, అబ్దుల్ ఆహద్, బాబ్జి, యాసిన్, నౌషాద్, జమీల్, కాకి పద్మ, సాగర్, రామరాజు, ఖాజావల్లి, హకర్స్ బాలాజీ, భాషా, బోణి దేవా, దుర్గా ప్రసాద్, కిషోర్, రమేష్, నల్లబాబు, తిత్తి కృష్ణ, సలీమ్, ఆదినారాయణ, రమణమ్మ, మాధురి, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

కొండా రమాదేవిని సత్కరించిన శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం నేతలు

విశాఖపట్నం : విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్పర్సన్ గా నియమితులైన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖ యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ అక్క కొండా రమాదేవిని వారి ఇంటివద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులు గొళ్లకోట సుబ్బారావు, శంకర్ బాబు, చక్రధర్ , సత్యా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన గుంటూరు మాజీ ఎమ్మెల్యే

- జియాఉద్దీన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

తాడేపల్లి: గుంటూరు జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జియాఉద్దీన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. జియా ఉద్దీన్ గుంటూరు-1 మాజీ ఎమ్మెల్యే. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా జియాఉద్దీన్ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫా, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి హాజరయ్యారు. ఇక పార్టీలో చేరిన అనంతరం జియాఉద్దీన్ మాట్లాడుతూ.. మైనారిటీలకు నిజమైన న్యాయం చేస్తున్న నాయకుడు వైఎస్ జగన్ అని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మైనారిటీ సోదరుడు జగన్ సీఎంగా ఉండాలని కోరుకుంటున్నాడని చెప్పారు. వారి అభీష్టం మేరకే తాను వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో పని చేయడమే తనకు దక్కే హోదా అని వెల్లడించారు.

టీడీపీ హయాంలో మైనారిటీ మంత్రిని కూడా పెట్టని ఘనత చంద్రబాబుది అని విమర్శించారు. తన కుటుంబానికి తీవ్ర అన్యాయం చేసిన వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. తన సోదరుడు మరణించాక పదవులు ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఓ ఏడాది ఉందనగా మైనారిటీ కార్పొరేషన్ ఇచ్చాడని గుర్తుచేశారు. మైనారిటీలకు నిరంతరం న్యాయం జరగాలంటే వైఎస్ జగన్ చిరకాలం సీఎంగా ఉండాలని జియాఉద్దీన్ తెలిపారు. తాను ఎటువంటి పదవులు ఆశించి పార్టీలో చేరలేదని స్పష్టం చేశారు.

కరోనా నిబంధనలు పాటిస్తూ వైభవంగా మాధవదార కుంచమాంబ అమ్మవారి పండగ

మధుసూదన రావు, ఉపాధ్యక్షులు కంచరాన సూర్యనారాయణ, కార్యదర్శి సనపల కీర్తి, సహాయ కార్యదర్శి పప్పల గౌరీ శంకర్ రావు, కోశాధికారి సనపల శ్రీకాంత్, దేవాదాయ శాఖ చైర్మన్ మరియు మార్కెటింగ్ శాఖ చైర్మన్ పూజారి ఉదయ్ కుమార్, మార్కెటింగ్ శాఖ చైర్మన్ పేడాడ పాండురంగారావు, కార్యవర్గ సభ్యులు నంబాల సూర్యారావు, సనపల నరసింహస్వామి, చౌదరి కళ్యాణ్ కుమార్, మాధవధార గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మాధవధార : కరోనా నిబంధనలు పాటిస్తూ మాధవధార గ్రామ ఇలవేల్పు కుంచమాంబ అమ్మవారి పండుగను మంగళ వారం శ్రీ మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శతకం పట్టు వద్ద అమ్మవారికి ఉదయాన్నే అమ్మవారు మోపర్లు కంచరాన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో అమ్మవారు దర్శనాలను నిలిపివేశారు. మాధవధార ,తెన్నేటి నగర్, కళింగ నగర్, మురళి నగర్ తదితర ప్రాంతాలలో అమ్మవారు పూల ఘటాలను ఇంటింటికీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షులు సనపల బంగారు రాజు, 50 వ వార్డ్ కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు పూజారి

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలే తన మొదటి ప్రాధాన్యత

కంట్రోల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా 2016 వరకు పనిచేశారు. 2016లో పదోన్నతిపై తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ లో పి & ఎమ్ ఎమ్, ప్రాజెక్ట్స్ విభాగాలలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా, విజయవాడ జోన్ చీఫ్ ఇంజనీర్‌గా 2019 వరకు పనిచేశారు. విజయవాడ ప్రధాన కార్యాలయంగా కొత్తగా ఏర్పడిన ఏపీసీపీడీసీఎల్ కు సంతోషరావును డైరెక్టర్ (టెక్నికల్)గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన కె. సంతోషరావుకు సంస్థ డైరెక్టర్లు కె. రాజబాపయ్య, బి. రమేష్ ప్రసాద్, డి. చంద్రం, సీజీఆర్ఎఫ్ ఛైర్ పర్సన్ డి. ధర్మారావు, సీజీఎంలు ఓ. సింహాద్రి, వి. విజయలలిత, ఆర్. శ్రీనివాసరావు, జి. శరత్ కుమార్, ఎన్. గంగాధర్, కెవిసిహెచ్ పంతులు, హెచ్. గోపాలరావు, ఏ. వెంకటేశ్వరరావు, సి. శ్రీనివాసమూర్తి, డి. సత్యనారాయణ, పివివి సత్యనారాయణ కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది, ఐదు జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఏవీవీ సూర్యప్రతాప్(విశాఖపట్నం), ఎల్. మహేంద్రనాద్(శ్రీకాకుళం), ఎస్. మనిలామని(విజయనగరం), టీవీఎస్ఎన్ మూర్తి, (రాజమహేంద్రవరం), ఎస్. జనార్ధనరావు(ఏలూరు), వివిధ యూనియన్ల, అసోసియేషన్ల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాత్రి కర్ఫ్యూ పొడిగింపు

వ్యాక్సిన్ వేసే ప్రక్రియ ప్రారంభించాలని వైద్యారోగ్య శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. ప్రైవేటు ఆస్పత్రులకు ఇచ్చే కోటాను రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలో పిల్లల ఆస్పత్రుల పనులు వేగవంతం చేయాలన్నారు. పీహెచ్‌సీల్లోనూ ఆక్సిజన్ సిలిండర్లు, ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సబ్‌సెంటర్లలో టెలీమెడిసిన్, ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉండాలన్నారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే సహించం

తెలిసిందే. ఈ నేపథ్యంలో గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, పలు కార్మిక సంఘాలు చేపట్టిన ఉక్కు పరిరక్షణ ఉద్యమంలో స్వయానా ఆయన పాల్గొని తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరిచిన విషయము అవగతమే... ఈ నేపథ్యంలో లోక్ సభలో లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ ఎంపీలు ప్లకార్డులు పట్టుకొని నిరసన గళాన్ని నేడు సభాపతికి వినిపించారు... ఇందులో భాగంగా విశాఖ ఎంపీ ఎం. వి .వి సత్యనారాయణ "వైజాగ్ స్టీల్ ప్లాంట్-నాట్ ఫర్ సేల్" అంటూ తనదైన గళాన్ని వినిపించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఆత్మార్పణ త్యాగ ఫలమే వైజాగ్ స్టీల్ ప్లాంట్ అని, అటువంటి ఉక్కు కర్మాగారాన్ని అమ్మకానికి పెట్ట దలచిన కేంద్ర దుశ్చ ర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోలేని పక్షంలో పార్టీ ఆదేశాల మేరకు తాము ఎంతవరకైనా వెళ్లి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిలుపుదల చేసేంతవరకు కృషి చేస్తామన్నారు. సభా కార్యక్రమాలు అడ్డుకున్న తరుణంలో, స్పీకర్ మధ్యాహ్నం రెండు గంటల వరకు లోక్ సభ ను వాయిదా వేశారు.

ప్రత్యేక హోదాపై హోరెత్తిన రాజ్యసభ

చూస్తోంది. మీ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి సభలో సుహృద్భావ వాతావారణం నెలకొని చర్చ కొనసాగడానికి సహకరించండి. మీరు కూడా చర్చలో పాల్గొని కోవిడ్‌ను ఎదుర్కోవడంలో మీ ప్రభుత్వం అనుభవాలు, సలహాలు, సూచనలను తోటి సభ్యులతో పంచుకోండి. ఆందోళనను విరమించి చర్చలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నా. మీరు లేవనెత్తుతున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని అన్నారు. అయినప్పటికీ పోడియం వద్ద ఉన్న వైఎస్సార్సీ ఎంపీలు మాకు న్యాయం కావాలి అని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను ముందుకు సాగనీయకపోవడంతో సభ తిరిగి కొద్ది సేపు వాయిదా పడింది.

థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

1,80,82,390 ఇంకా (బ్యాలెన్స్‌డు డోసులు) వినియోగించాల్సిన డోసులు 8,65,500 ఇప్పటివరకు ఇచ్చిన డోసులు సంఖ్య 1,82,49,851 సమర్ధ నిర్వహణ ద్వారా దాదాపుగా 11 లక్షల డోసులు ఆదా ఐదేళ్లలోపు పిల్లలున్న తల్లులందరికీ 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తయింది విదేశాలకు వెళ్లే వారిలో ఇప్పటివరకు 31,796 మందికి వ్యాక్సినేషన్ సమర్ధ నిర్వహణద్వారా ఆదా చేయడం సాధ్యమైంది 45 సంవత్సరాల దాటిన వారికి వ్యాక్సినేషన్ పూర్తయిన తర్వాత ప్రయారిటీగా ఉపాధ్యాయులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలి గడిచిన మే నెల నుంచి ప్రైవేటు ఆస్పత్రులకు కేటాయించిన వ్యాక్సిన్ డోసులు 35 లక్షలు కేవలం సుమారు 4,63,590 డోసులు మాత్రమే వినియోగం ఆ కోటాను రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయం గర్భిణీ స్త్రీలకు వాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా కొనసాగాలి వాక్సినేషన్‌పై వారికి అవగాహన కలిగించాలి అధికారులకు స్పష్టం చేసిన సీఎం.

విదేశీ విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలి

వర్సిటీ బడ్జెట్, ప్రగతిపై చర్చించిన వర్సిటీ పాలక మండలి సభ్యులు

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ సతీష్ చంద్ర సూచించారు. మంగళవారం నిర్వహించిన ఏయూ పాలక మండలి సమావేశంలో ఆయన వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షలను అనుగుణంగా దేశంలోని అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలపాలని సూచించారు. విదేశీ విద్యార్థులను అనుసంధానం చేయడం వేగవంతం చేయాలని, మరింత ఎక్కువ మంది విదేశీ విద్యార్థులకు స్థానం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు ఏయూ బడ్జెట్, ప్రగతిపై చర్చించారు. వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతిని పాలక మండలి సభ్యులు అభినందించారు. వర్సిటీ అభివృద్ధికి విలువైన సూచనలు అందించారు. పాలక మండలి సమావేశంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య ఆర్.శివ ప్రసాద్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఏ.క్రిష్ణమంజరి పవార్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కె.వి.ఎస్ ఆంజనేయ వర్మ, పి.ఏసుపాదం, డాక్టర్ ఎం.వి సాయి దేవ మణి, డాక్టర్ సి.హెచ్.వి ఎం.కె హరి, ఎఫ్ఓ డి.వనజా రాణిలు నేరుగా సమావేశానికి హాజరయ్యారు. ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ పి.భాస్కరలు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

PLOTS FOR SALE
CONTACT FOR VUDA APPROVAL PLOTS
Visakhapatnam to 40km - with Gated - Community
U.V.RAMANA
9885788083

ఇండియా నెంబర్ ఒన్ పార్మాసిటకల్స్ కంపెనీలో
లారస్ ల్యాబ్స్ ఒకటి

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

పరవాడ : ఇండియాలోగల పార్మాసిటికల్స్ కంపెనీలో బెస్ట్ కంపెనీలో లారస్ ల్యాబ్స్ ఒకటిగా నిలిచింది అని కంపెనీ యాజమాన్యం తెలిపారు. ఇటీవలే జరిగిన ఎంప్లాయిస్ 2021 అవార్డ్స్ కార్యక్రమంలో ఇండియా పార్మసిటకల్స్ కంపెనీలో గల లారస్ ల్యాబ్స్ కంపెనీ బెస్ట్ కంపెనీగా నిలిచింది అన్నారు. ఈ అవార్డ్స్ రావడము పట్ల పలువురు కంపెనీ ప్రతినిధిలు మరియు లారస్ ల్యాబ్స్ ఎంప్లాయిస్ హర్షం వ్యక్తం చేశారు.

కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన కార్పొరేటర్లు
మేయర్ ని కలిసి వార్డు అభివృద్ధి పై వినతి పత్రం ఇచ్చిన కార్పొరేటర్లు

విశాఖపట్నం : జగన్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన దక్షిణ కార్పొరేటర్ల్. చైర్మన్ పీఠాన్ని అలంకరించిన విద్యా విభాగం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయ ప్రసాద్ ని, వి.ఎం. ఆర్.డి.ఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు, గ్రంధాలయ చైర్మన్ కొండా రమాదేవి లను కె.ఎన్.ఆర్ ట్రస్ట్ అధినేత, 32వ వార్డ్ కార్పోరేటర్ కందుల నాగరాజు, 35వ వార్డ్ కార్పోరేటర్ విల్లురి బాస్కర్ రావు,39వ వార్డ్ సాదిక్, 29 వ వార్డ్ ఉటుకురి నారాయణ,37వ వార్డ్ చెన్న జానకి రామ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని ఇచ్చి అభినం దించారు. అలాగే అందరూ మేయర్ ని కలిసి తమ వార్డుల అభివృద్ధి కోసం వినతిపత్రం సమర్పించారు.

అంబేరుపురం లో ఘనంగా జగన్నాథ స్వామి పండుగ
- భారీ అన్న సమారాధన

జగన్నాథ స్వామి గోనాలను తీసుకెళ్తున్న తనకళ కోటి దేముళ్ళు కుటుంబ సభ్యులు, భక్తులు

చోడవరం : మండలంలోని అంబేరు పురం గ్రామంలోని మాజీ ఎంపీటీసీ సభ్యులు తనకల కోటి దేముళ్ళు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జగ న్నాథ స్వామి వారి పండుగ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి పండుగ సందర్భంగా భక్తులంతా ఊరేగింపుగా వెళ్లి గోనలతో నీటిని తీసుకొచ్చి స్వామివారికి అత్యంత ప్రీతి కరమైన పిండివంటలను చేసి నివేదించి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

మధ్యాహ్నం భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు. చోడ వరం ప్రముఖ న్యాయవాది కాండ్రే గుల డేవిడ్ తన సతీమణి, కుటుంబ సభ్యు లతో కలిసి జగన్నాథ స్వామి వారిని దర్శిం చుకొని, ప్రసాదం తయారీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

జగదీష్ ప్రకాష్, మద్దాల కథ జగ్గారావు. మద్దాల జగ్గారావు, మద్దాల జగన్నాధరావు తనకల జగన్, వైసిపి స్థానిక యూత్ కమిటీ సభ్యులు తనకల తాతం నాయుడు, చదరం అప్పారావు, కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విఎంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మలని కలిసిన
మూడవ వార్డు వైసీపీ నాయకులు

భీమునిపట్నం : విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అయినటువంటి అక్కరమాని విజయనిర్మల వెంకట రావు కి వి.యం. ఆర్.డి. ఎ చైర్మన్ గా నియ మితులైనందుకు గాను భీమిలి జి.వి.ఎం.సి.3వ వార్డు వైఎస్ ఆర్సీపీ నాయ కులు పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నరసిం గరావు, బి.సి.సెల్ అధ్య క్షులు వాసుపల్లి కొండ బాబు, పి.యం.యం. వై.పి, జిల్లా సభ్యులు కదిరి ఎల్లాజీ, తలాడ నవీన్ అక్కర మాని విజయనిర్మల వెంకటరావు ని దుశ్శాలువ పుష్ప గుచ్చంతో అభినందించారు.

బొల్లవరపు జాన్‌వెస్లీకి
శుభాకాంక్షలు తెలిపిన రాముయాదవ్

విశాఖపట్నం : ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు బొల్లవరపు జాన్‌వెస్లీకి ఏపీ స్టేట్ క్రిస్టియన్ (మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన జాన్‌వెస్లీకి కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువతో, పూలమాలలతో సత్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి & అక్కినేని ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు బి.రాముయాదవ్.

అప్పన్న ను దర్శించుకున్న
వైసీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళ వారం చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకగా స్వామి దర్శనం అనంతరం వీరికి వై ధికులు వేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పూడిమడక తీరంలో
ఏషియన్ పెయింట్స్ సోలార్ వెలుగులు
ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు చొరవతో

అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైనపూడిమడక సముద్ర తీరంలో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన సోలార్ దీపాల వెలుగులు జిగేలు మనిపిస్తున్నాయి. సము ద్రంలో ఉదయం 3 గంటలకు వేటకు వెళ్లేటప్పుడు, రాత్రి సమ యంలో వచ్చేటప్పుడు మత్స్య కారులు పడే ఇబ్బందులను సర్పంచ్ చేపల సుహాసిని వెంకట రమణ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఏషియన్ పెయింట్స్ యాజమాన్యంతో మాట్లాడి తీరంలో లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో ఏషియన్ పెయింట్స్ యాజమాన్యం వెంటనే స్పందించి సిఎస్ ఆర్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో తీరంలో జాలారిపాలెం నుండి కడపాలెం వరకు 30 లైట్లను వేయించారు. సాయంత్రమైతే లైట్ల వెలుగులో తీరప్రాంతమంతా పట్టపగలులా కనిపిస్తుంది. ఈ సందర్భంగా సర్పంచ్,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజుకు, ఏషియన్ పెయింట్స్ యాజమాన్యంకు కృతజ్ఞతలుతెలియజేశారు.

శేషపాన్పు అవతారంలో
శ్రీ జగన్నాథ స్వామి దివ్య దర్శనం

విశాఖపట్నం : పాత నగరం టౌన్ కొత్త రోడ్డు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం సన్నిధిలో దశావతార మహోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ జగన్నాథ స్వామి శేష పాన్పు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు విశాఖ నగర మేయర్ జి హరి వెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు స్థానిక కార్పొరేటర్ మేరీజోన్ స్వామివారిని దర్శించుకున్నారు ఆలయఈవో సాంప్రదాయ రీతిలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వ చనం చేసి ప్రసాదాలు అందజేశారు ఆలయ కార్యనిర్వహణ అధి కారి టి.రాజగోపా రెడ్డి సారథ్యంలో ఉత్సవాలు జరుగు తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పి.జగన్నాథ చార్యులు, పి.రంగనాథాచార్యులు ఆధ్యాత్మిక వేత్త ఎం.వి రాజశేఖర్ ఆలయ సిబ్బంది వై.ప్రసాద్ సిహెచ్ శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సేవలో
మాజీ వైస్ ఎంపీపీ తనయుడు ఉమ్మిడి జగన్

అచ్యుతాపురం : దివ్యాంగులకు సేవ చేయడంలో ఆత్మతృప్తిని స్తుందని పూడిమడక వైసిపి నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు తనయుడు ఉమ్మిడి జగన్ అన్నారు. ఆదివారం మండలంలో కొండకర్ల అనాధాశ్రమంలో దివ్యాంగుల పిల్లలకు ఒక పూట భోజనం, పళ్లు, పుస్తకాలు ఆయన అందజేశారు. ఈ సంధర్భంగా జగన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతి ఒక్కరు ఆదుకొని వారి ఉన్నత స్థాయికి ఎదిగేలా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, కుమార్ తదితరులు ఉన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు ఆధ్వర్యంలో
జివియంసి నగర మేయర్, కమిషనర్ 35వవార్డు పర్యటన

విశాఖపట్నం : 35వ వార్డు లో మంగళవారం జివియంసి నగర మేయర్ గౌరవ గొలగాని హరి వెంకటకుమారి, జివియంసి కమిషనర్ జి.సృజన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు ఆధ్వర్యంలో 35 వ వార్డు అభివృద్ధిలో భాగంగా వార్డు పర్యటన జరిగినది. ఈ వార్డు పర్యటన లో ముఖ్యాంశాలు ఎప్పటి నుంచో వున్నా పలు సుదీర్ఘ సమస్యలు అంశాలపై చర్చించడం జరిగినది. అంతేకాక ముఖ్యంగా వెలమపేట, లక్ష్మీ నగర్ ప్రాంతవాసులకు గృహ నిర్మాణాల కోసం, వార్డు లో వున్న యుజిడి సమస్యలు, అలాగే రామకృష్ణ రైతు బజార్ లో 157 షాప్స్ లో 54 మంది వ్యాపారస్తులు మిగతా 103 షాప్స్ కొంతమంది నాయకులు కలసి రైతులకు షాపులు ఇవ్వకుండా వాలా దౌర్జన్యం తో అమ్ము కుంటున్నారని చెప్పారు. అలాగే పూర్ణా మార్కెట్లో వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్థులకు లైటింగ్ కోసం మరియు ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నిర్మాణం పనుల కోసం, అంతేకాక వార్డు లో వున్నా ప్రతి చోటా కాలువ లను పరిశుభ్రం పరచాలని అంగన్వాడీ సామాజిక భవనం లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. స్మార్ట్ సిటీ లో భాగంగా వార్డులో కార్పొరేటర్ చెప్పిన ప్రజా సమస్యలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చెప్పిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. సంబంధించిన అధికారు లకు నగర మేయర్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవియంసి మేయర్‌కి కమిషనర్‌కి జివియంసి అధికారులకి మన 35వ వార్డ్ కార్పొరేటర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం,
దాకమర్రి
రేఖా నెం.09/2021 తేది: 13-07-21

టెండరు ప్రకటన

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, దాకమర్రి గ్రామ పంచాయితీ పరిధిలో 2021-22 సంవత్సరంనకు ఈ దిగువ వివరించిన పనులు కొరకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది.
టెండర్లు తేది.24-7-2021 ది శనివారం మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు ఈ దిగువ సంతకం దారునిచే స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 1.00 గం॥లకు అప్పటికీ హాజరు అయిన టెండరుదారులు లేక వారి ఏజెంట్లు సమక్షంలో తెరువబడును. టెండరు దాఖలు చేయు వారు విధిగా ధరావత్తు సొమ్ము చెల్లించి ఉండవలెను. ఖరారు కాబడిన టెండరు దారులు పంచాయితీ నిబంధనలను అనుసరించి రూ.100/-లు బాండు పేపర్‌పై అగ్రిమెంట్ సమర్పించవలెను. టెండరు షరతులు తెలియగోరు వారు కార్యాలయ పని వేళల యందు వచ్చి తెలుసుకొనగలరు.

వ.నెం	పని వివరము	చెల్లించవలసిన ధరావత్తు (రూపాయలలో)
1.	దాకమర్రి గ్రామ పంచాయితీ ఏరియాలో 2021-22 సంవత్సరంనకు పారిశుధ్య పనులు నిర్వహణ నిమిత్తం 6గురు లేబర్ సరఫరా చేయుట (ఒకొక్కరికి నెలకు రేటు తెలుపవలెను)	2000
2.	దాకమర్రి గ్రామ పంచాయితీ ఏరియాలో 2021-22 సంవత్సరంనకు మంచి నీటి సరఫరా పథకం నిర్వహణ నిమిత్తం 5గురు లేబర్ సరఫరా చేయుట (ఒకొక్కరికి నెలకు రేటు తెలుపవలెను)	1000
3.	దాకమర్రి గ్రామ పరిధిలో వీధి దీపములు రిపైర్లు మరియు నిర్వహణ నిమిత్తం ఇద్దరు లేబర్ సరఫరా చేయుట	1000

గమనిక : 1. పైపనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా పంచాయితీ అధికారి అనుమతి ఉత్తర్వులకు లోబడి ఆమోదించబడును.
2. టెండర్లు ఏ కారణం చేతనైనను రద్దు పరుచుటకు వాయిదా వేయుటకు లేక మరల నిర్వహించుటకు గ్రామ పంచాయితీకి అధికారం కలదు.

సం॥ xxxxxx
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, దాకమర్రి.

ఇంటింటి నుండి చెత్త సేకరణ జరగాలి
- జివిఎంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు

విశాఖపట్నం : జివిఎంసి పారిశుధ్య సిబ్బంది ప్రతీ రోజూ క్రమం తప్పకుండా ఇంటింటి నుండి వేరు చేసిన చెత్తను సేకరించాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు అన్నారు.మంగళవారం 6వ జోన్ 64వ వార్డులో గల గాజువాక, దిబ్బపాలెం, దయాళ్ నగర్, గంగవరం ప్రాంతాలలో అదనపు కమిషనర్ పర్యటించారు. ఈ పర్యటనలో ఇంటింటి నుండి వేరు చేసిన చెత్త సేకరణ జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించారు. సేకరించిన చెత్తను వెనువెంటనే రోజుకు మూడు పర్యాయములు తరలించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. అన్ని దుకాణముల వద్ద డస్ట్ బిన్లు ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్లపై, కాలువలలో, ఫుట్ పాత్ లపై, బహిరంగ ప్రదేశాలలో చెత్తను పార వేయకుండా ప్రజలకు అవగాహనను కల్పించాలన్నారు. వార్డులలో పందులు సంచరించకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా దోమలను నివారించుటకు కావలసిన చర్యలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ను, కార్యదర్శులను ఆదేశించారు.

విజయభాను సంపాదకీయం

మృత్యుభయ నివారిణి మానసాదేవి!

'మనసా కశ్యపాత్మజా' అని చెప్పే మానసాదేవి ప్రకృతిలో వెలసిన మూడవ ప్రధానాంశ స్వరూపం. ఈమె కశ్యప ప్రజాపతి మానస పుత్రిక. పూర్వం భూమ్మీద మనుషుల కంటే అధికంగా పాములు ఉండేవట. అవి విచ్చలవిడిగా సంచరిస్తూ మానవాళిని భయభ్రాంతులకు గురిచేస్తుంటే కశ్యపముని తన మనసు నుంచి ఈ ఆది దేవతను సృష్టించాడు. ఈమె సర్పాలకు తిరుగులేని అధినేత్రి. మహాయోగేశ్వరి. పరాత్పరున్ని మనసులో నిలుపుకొంటుంది. సార్థక నామధేయ, వైష్ణవి, సిద్ధయోగిని. మూడు యుగాల పాటు శ్రీకృష్ణుని కోసం తపస్సు చేసింది.

'జరత్కారు' అనే మహాముని కఠినమైన బ్రహ్మచర్యాన్ని పాటిస్తుంటే, ఒకరోజు అతనికి పితృదేవతలు కలలో కనిపించి, 'నువ్వు వివాహితుడవై ఉత్తమ సంతానం పొంది మాకు పిండ ప్రదానం చేస్తే ఉత్తమగతులు కలుగుతాయని' చెప్తారు. దాంతో కశ్యపముని సలహా మీద మానసాదేవిని పెండ్లాడాడు. పరమశివుడు క్షీరసాగర మథనంలో హాలాహలాన్ని మింగగా, అది ఆయనపై పనిచేయకుండా చేసింది ఈ మానసాదేవియే. అందుకే, ఈమెను 'విష హరదేవి'గానూ పిలుస్తారు. గౌరవర్ణం కారణంగా ఆమెను అందరూ గౌరిగా ఆరాధిస్తుండటంతో 'జగద్గౌరి'గానూ స్థిరపడింది. ఆమె శివుడి శిష్యురాలు కావడంతో 'శైవి' అనే పేరు కూడా వచ్చింది.

మానసా దేవి మొదట విష్ణు భక్తురాలు కనుక 'వైష్ణవి' అయింది. పరీక్షిత్ మహారాజు కొడుకు జనమేజయుడు సర్పయాగం చేసే వేళ పాముల ప్రాణాలను కాపాడింది కనుక 'నాగేశ్వరి', 'నాగభగిని' అనే పేర్లతోనూ పిలువబడింది. హరుడి నుంచి సిద్ధయోగం పొందినందున 'సిద్ధయోగినీ' అయ్యింది. మరణించిన వారిని బతికించగలదు కాబట్టి, 'మృత సంజీవని'. మహాతపస్వి, మహాజ్ఞాని జరత్కారునికి ఇల్లాలైనందుకు 'జరత్కారువు ప్రియ'. ఆస్తికుడు అనే మునీంద్రునికి కన్నతల్లి కాబట్టి, ఆస్తికమాతగా పిలువబడింది. ఇలా ఆమెకు మొత్తం పన్నెండు పేర్లు. ఈ నామాలను పూజా సమయంలో పఠించిన వారికి సర్పభయం ఉండదు. పది లక్షల సార్లు పఠిస్తే 'స్తోత్ర సిద్ధి' కలుగుతుందని శాస్త్రం. దీని వల్ల మహా విషం తిన్నా జీర్ణించుకోగలుగుతారట. పడగెత్తిన పామును వాహనంగా చేసుకున్నందుకు నాగ గణమంతా ఆమెను సేవిస్తుంటారు.

యోగినే కాక నాగసాయిని కూడా. తపస్వరూపిణి. తపస్విలకు తపఃఫలాన్నిచ్చే తల్లిగానూ మానసాదేవిని భారతీయులు ఆరాధిస్తారు. 'జీవులన్నింటిలో భగవంతుడున్నాడని, ఏ ప్రాణినీ బాధించకూడదని, దేనివల్ల జరిగే మేలు దానివల్ల జరుగుతుందని' మన ధర్మశాస్త్రంలో చెప్పినట్లుగానే సర్పపూజ కూడా ఆచరణలోకి వచ్చింది. కొన్ని వేదమంత్రాలలో అయితే, సర్పమంత్రాలు ప్రత్యేకంగా ఉన్నట్టు 'దేవీ భాగవతం' చెప్తున్నది.

సర్పాలకు గుళ్లూ గోపురాలు పెద్దగా లేకున్నా ప్రకృతితో పాటు సర్పారాధన అనాదిగా మనకు ఆచారమైంది. ఆ సర్పాలకు అధిపతి ఈ దేవియే. మానవ సంతానానికి, సంపదలకు కూడా ఈ తల్లియే అధిపతి. హరిద్వార్‌లో మానసాదేవి ఆలయం ఉంది. ఈమె దయతోనే మనకు నాగుల అనుగ్రహం లభిస్తుంది. ఒంటి నిండా సర్పాలతో, తల మీద పడగతో, ఒడిలో పిల్లవాడితో ఉన్న మానసాదేవి శిల్పాలు మనకు అక్కడక్కడా కనిపిస్తాయి. ఈమె నాగపూజ్యయే కాదు, లోకపూజ్య కూడా. ఈ తల్లిని ఆరాధించినవారు సమస్త కామ్యాలు పొందుతారు. చెట్టుకొమ్మ, మట్టికుండ, నాగరాయి, పుట్ట ఇలా ఏ రూపంలోనైనా ఈమెను పూజిస్తారు. అసలు ఏ రూపం లేకుండానూ ధ్యానం చేయవచ్చు. ఇటు ఆచారయుక్తమైన ఆలయాల్లో మూలవిరాట్టుగా, అటు గ్రామదేవతగానూ మానసాదేవి విశేషంగా పూజలందు కుంటున్నది. ఆ తల్లిని అందరం భక్తిశ్రద్ధలతో ఆరాధిద్దాం.

జగన్నాధుని సన్నిధిలో ప్రసాద వితరణ

- జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం : టౌన్ కొత్త రోడ్డు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే శ్రీ జగన్నాధ స్వామి వారి దేవస్థానంలో దశావతార మహోత్సవ కార్యక్రమంలో విశాఖపట్నం నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పాల్గొన్నారు. గోపాలపట్నం ఆధ్యాత్మిక సేవా సంస్థ, శ్రీ హరి సేవా సభ్యుల సహకారంతో శయన ఏకాదశి సందర్భంగా శ్రీ జగన్నాధ స్వామి శేషపాన్పు అవతారంలో దర్శన మివ్వగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దర్శించుకొని, అక్కడకు దర్శనానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ గావించినారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కార్పొరేటర్ ఎం. మేరీ జోన్స్ ఆలయ కార్యనిర్వాహనాధికారి టి. రాజ గోపాల రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజ శేఖర్, ఆలయ అర్చకులు జగన్నధాచార్యులు, రంగానధాచార్యులు సంస్థ కార్యదర్శి ఎన్. అప్పారావు, శ్రీ హరి సేవా సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతంలో ఏయూ పీజీ కేంద్రం ఏర్పాటు చేయండి

వీసీ ప్రసాద రెడ్డికి వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి పి.బాలరాజు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉపయుక్తంగా ఆవివాసీ ప్రాంతంలో ఏయూ పీజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి పి.బాలరాజు కోరారు. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. డిగ్రీ కోర్సులకు అదనపు సెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఆదిమ గిరిజన జాతుల యువత ఉన్నత విద్యను పొందే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని వీసీని కోరారు. దీనిపై వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సానుకూలంగా స్పందించారు.

నెడ్ క్యాప్ చైర్మెన్ కె .కె రాజుకి శుభాకాంక్షలు తెలిపిన సదరం జ్ఞానేష్

మాధవధార : నెడ్ క్యాప్ చైర్మన్ గా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె .కె రాజు నియమితులైన శుభ సందర్భంగా మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం లో కె.కె రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం 'మేమోంట్ ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన 53 వ వార్డు వైసిపి నాయకులు సదరం జ్ఞానేష్, సూర్య.

ఘనంగా ఒడియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

మధురవాడ: రాష్ట్ర ఒడియా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివాజీ పాణిగ్రాహి జన్మదిన వేడుకలను విశాఖపట్నం జిల్లా నలుమూలలా ఘనంగా నిర్వహించారు. విశాఖ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అధికారి వారి ఆధ్వర్యంలో పెదవాల్తేరు నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీ జ్వాలపురం శ్రీకాంత్ హాజరై ఒడియా బ్రాహ్మణ వృద్దులకు దుప్పట్లు,పళ్ళు,ఆనందయ్య కారోనా మందు ఉచితంగా పంపిణీ చేశారు. అల్లిపురంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కళాతృస్నారవితేజదాస్ విచ్చేసి కేక్ కట్ చేసి సబ్యులకు దుప్పట్లు,పళ్ళు పంపిణీ చేశారు . అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహించిన పట్టణ నిరాశ్రయిల కేంద్రం లో భోజన,పళ్ళు,దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చెపట్టారు.అలాగే గాజువాక, ఆగనంపుడి, గోపాలపట్నం,మధురవాడ మొదలగు ప్రాంతాల్లో పేదబ్రాహ్మణులకు దుప్పట్లు,పళ్ళు పంపిణీ నిర్వహించారు.ఈ కార్యకరంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాలుపాత్రో, ఉపాధ్యక్షులు నర్సింగ్ సాహు, ప్రధాన కార్యదర్శి రాజు నారాయణ పాణిగ్రాహి, నరేష్ పాత్రో ఆర్గనైసింగ్ సెక్రటరీ,బలరాం పాడికార్యదర్శి,సంతోష్ పాడి, కోశాధికారి,ఆర్.ఎన్ సాహు, మురళి సాహు,నిరంజన్ పాణిగ్రహి,నర్సింగ్ సాహు , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శిపై దాడి

మధురవాడ: జీవీఎంసీ జోన్-2 పరిధి పెద్దబుషికొండ సచివాలయ పరిధిలో యూ.పి. హెచ్.సి.ని వ్యతిరేకిస్తూ మౌలికవసతులు కార్యదర్శి మహేష్ పై మంగళవారం జరిగిన దాడిని ఖండిస్తూ గ్రామవార్డ్ సచివాలయ ఉద్యోగుల సంఘం రి.నెంబర్:13/2020 ఆధ్వర్యంలో స్థానిక పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి దాడి చేసిన వాళ్లపై కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భార్గవ్ సుతేజ్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పై దాడులకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిరంజీవి మాట్లాడుతూ గ్రామా వార్డ్ సచివాలయ సిబ్బందికి తాము ఎల్లపుడు అండగా ఉంటామని ఈ రోజు జరిగినదాడి బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రవి కుమార్ జీవీఎంసీ కమిటీ అధ్యక్షుడు శివ ప్రసాద్ జిల్లా నాయకులుఅనిల్, బంగారురాజు,కిషోర్,రాము, సచివాలయ కార్యదర్శులు వెస్లీ, నాగరాజు మరియు వివిధ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వాల్తేరు క్లబ్ లో గోల్ఫ్ కోర్స్

విశాఖపట్నం : విశాఖ వాల్తేరు క్లబ్ లో నూతనంగా గోల్ఫ్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈస్ట్రన్ నావల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ అజేంద్ర బహదూర్ సింగ్, నావెల్ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ బిశ్వాజిత్ దాస్‌గుప్తా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్ఫ్ క్రీడతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం లభిస్తాయన్నారు. సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ క్లబ్ అధ్యక్షుడు పి.ఫణీంద్ర బాబు, ఉపాధ్యక్షుడు ఎంఏ మురేల్, గౌరవ కార్యదర్శి వి. సీతారామయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ గోల్ఫ్ అరీనాను ప్రాక్టీస్ రేంజ్, పుటింగ్ గ్రీన్ మరియు లాంజ్ తో అందంగా తయారు చేయడం జరిగింది. సభ్యులు ఇక్కడ కోచింగ్ సదుపాయాన్ని పొందవచ్చు.గోల్ఫ్ క్రీడ మీరు చిన్నతనంలో ఆడటం ప్రారంభించి వృద్ధాప్యంవరకు ఆడుకొనే క్రీడ. ఇది సాధారణ వ్యాయామానికి అద్భుతమైన పని చేస్తుంది. కొన్ని గోల్ఫ్ కోర్సులలో ఆటగాళ్ళు 7-10 కిలోమీటర్లు నడుస్తారు దీని వలన మీ శరీరంలో రక్తాన్ని పంపింగ్ చేస్తుంది మరియు హృదయ స్పందన రేటును పెంచుతుంది.

విశాఖపట్నం, కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజయన్ చైర్మన్ గా నియమితులైన చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు ని వైస్సార్సీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ , 47వ వార్డ్ కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి,55 వ వార్డు కార్పొరేటర్ శశికళ, బొడ్డేటి గంగామహేష్, సబ్బవరం మండల మాజీ అధ్యక్షులు సబ్బవరపు ముత్యాలనాయుడు ,మాజీ కార్పొరేటర్ పెందుర్తి పుష్పాంజలి , నక్కవానిపాలెం గ్రామ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి ,ధర్మాల ఆనంద్ కుమారెడ్డి , శ్యాంకుమార్ రెడ్డి మరియు మహిళలు శుభాకాంక్షలు తెలిపారు .

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

7.5% వడ్డీతో గృహ ఋణాలు

విశాఖపట్నం : రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కొత్త స్కీంను అమలు చేస్తుందని విశాఖపట్నం బ్రాంచి మేనేజర్ తెలిపారు. ఈ స్కీం ద్వారా అతి తక్కువ వడ్డీ 7.5% తో గృహ ఋణాలు అంది స్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఈ సంధర్భంగా కోరారు. గృహ నిర్మాణము, కొనుగోలు కొరకు ఎన్.ఆర్.ఐ హౌసింగ్ లోన్, మార్టిగేజ్ లోన్, ఇంటి ఖాళీ స్థలము కొనుగోలు కొరకు, టేక్ ఓవర్ మరియు అదనపు ఋణము కొరకు లోన్స్ పొందవచ్చును. ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకుని తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 0891-2799297, 9392277773 నెంబర్‌కు సంప్రదించాలని బ్రాంచి మేనేజర్ తెలిపారు.

ట్రైకార్ చైర్మన్‌గా

బుల్లిబాబు నియామకంపై హర్షం

బిడిజాన అప్పారావు

కొయ్యూరు : రాష్ట్ర ట్రైకార్ చైర్మన్‌గా నియమింపబడిన శతక బుల్లిబాబు నియా మకంపై డౌనూరు సెగ్మెంట్ వైసిపి ఎంపిటిసి అభ్యర్థి బిడిజాన అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. పంచాయితీ సర్పంచులు, వైస్ సర్పం చులు, వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

తహశీల్దార్ కార్యాలయంలో

ఏసీబీ తనిఖీ

అచ్యుతాపురం : అచ్యుతాపురం తహశీల్దార్ కార్యలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.

వినతిపత్రం సమర్పించు కార్యక్రమంలో

సర్వసిద్ధి సన్యాసిరాజు

పరవాడ : పవన్ కళ్యాణ్ సూచన మేరకు నిరుద్యోగులకు అండగా తలపెట్టిన విశాఖపట్నం ఉపాధి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించు కార్యక్రమంలో 79 వార్డు నుండి సర్వసిద్ధి సన్యాసిరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయనతోపాటు మెడిశెట్టి విజయ్, జెర్రిపోతుల రమణ, నారాపిన్ని అప్పలరాజు, బొర్రాయ తదితర జన సైనికులు పాల్గొన్నారు.

శాంతినగర్ సచివాలయాన్ని సందర్శించిన

రౌతు శ్రీనువాస్

పరవాడ : జివిఎంసి 79 వ వార్డు పరిధి అగనంపూడి శాంతినగర్ సచివాలయం ను 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మంగళ వారము సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బందికి పని ఒత్తిడి బాగా పెరిగిందని గాజువాక నియోజకవర్గం మరియు పెందుర్తి నియోజకవర్గం కలయికలో గల 79 వార్డు లో పెందుర్తి నియోజక వర్గ పరిధిలో...

మూడు సచి వాలయాలు ఉండగా గాజువాక నియో జకవర్గ పరిధిలో ఒక సచి వాలయం ఉండడం చాలా దురదృష్ట కరమని ఈ విషయాన్ని గౌరవ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లి ఇంకా రెండు సచి వాలయాలు 79 వ వార్డులొ అవసరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఎన్ఆర్‌జియస్ పనులను పరిశీలించిన ఎమ్‌పిడిఒ హేమసుందర్

పరవాడ : మండల కేంద్రమైన పరవాడలోగల ఎమ్ డిఒ అపీసు మరియు ఎమ్అర్ఒ కార్యాలయ దగ్గరలో పదిలక్షలు ఎమ్‌జి ఎన్అర్‌జియస్ నిధులు వెచ్చించి జరుగుచున్న వాటర్ నిల్వ కొండ కాలు పనులను మంగళ వారము స్థానిక ఎమ్‌పిడిఒ హేమ సుందర్ రావు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో నాయుడు, పైల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చీమలాపల్లిలో

రైతు భరోసా చైతన్య యాత్ర

అచ్యుతాపురం : ప్రతి రైతు తప్పనిసరిగా సాగుచేసిన పంటను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి రంగాచారి అన్నారు.

మంగళవారం మండలంలో చీమలా పల్లిలో రైతుభరోసా చైతన్య యత్రలో బాగంగా ఆయన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు రైతుభరోసా కేంద్రాలు ద్వారా అందించే సేవలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో

మాజీ సర్పంచ్ సియాద్రి బైరాగినాయుడు, ఎంపీటీసి అభ్యర్థి నాగిరెడ్డి నాగేశ్వరరావు, పశు వైద్యాధికారి సింధు, పశువైద్య సహాయకులు రాజకుమార్, రైతులు తదితరులు ఉన్నారు.

తొలి ఏకాదశి సందర్భంగా

కళ్యాణ వెంకటేశ్వర స్వామికి లక్ష తులసి పూజ

భీమునిపట్నం : కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా మంగళవారం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో కొత్త. రామకృష్ణ విజయలక్ష్మి దంపతులు లక్ష తులసి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో....

ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, రేలంగి వెంకట అప్పల పర సయ్య, గొరపల్లి సన్యాసి రావు, గాడు ఆనంద్ బొండా.బాలాజి కనకల. సన్నిబాబు మరియు కంటుబుక్త. ముత్యాల రావు పాల్గొన్నారు..

98వార్డులో సమస్యల పై అధికారులతో

వీధులలో పర్యటించిన కార్పొరేటర్ పీవీ

సింహాచలం: 98 వ వార్డు సింహాచలంలో కార్పొరేటర్ పీ.వీ.నరసింహం జివియంసి శానిటేషన్ సిబ్బంది తో కలిసి పోస్టు ఆఫీస్ వీధి మధ్య వీధి బొమ్మిడి వీధిలో విస్తృతంగా పర్యటించి పలు సమస్యల పై సిబ్బందికి సలహాలు సూచనలు చేసి పారిశుధ్యం మెరుగు పరిచి ప్రజలు ఈ సీజన్ లో మలేరియా తదితర అనారోగ్యాల భారిన పడకుండా జాగ్రత్త లు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వార్డు ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు టీడీపీ వార్డు తెలుగు యువత అధ్యక్షుడు గుసిడి బాబు మజ్జి శ్రీనివాస రావు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ జగదీష్ పై ధ్వజమెత్తిన 'ఆళ్ల'

అనకాపల్లి : అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ఆరోపణలు చేస్తున్నారని, వైసీపీ అనకాపల్లి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అనకాపల్లి వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సూపర్ స్పెషాలటీ హాస్పటల్, మెడికల్ కాలేజ్ 500 కోట్లరూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్‌ని అనకాపల్లి నియోజక వర్గ ప్రజలు మాత్రమే కాకుండా, పార్లమెంటు పరిధిలో ఉన్న 7 నియోజక వర్గ ప్రజలు కూడా హర్షం తెలియజేస్తుంటే, కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాలు కోసం, గుడివాడ అమర్ నాద్ కు మంచి పేరొస్తుందనే అక్కసుతో అభివృద్ధిని అడ్డుకోవడం కోసం ఆటంకం కలిగించడం నిజంగా సిగ్గుచేటని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితువు పలికారు. కబ్జాల చరిత్ర మీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద దన్న సంగతి మర్చిపోవద్దని గుర్తుచేశారు. ఒక మంచి సంకల్పంతో ప్రజలకు మంచి చేసే దిశగా అడుగులు వేస్తున్న యువ ఎమ్మెల్యే గుడివాడ అమర్ నాద్ కు సహకరించాలి కానీ ఇలాంటి హేయమైన పనులు చేయటం రానున్న రోజులలో ఉన్న కాస్త ఉనికి కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఎద్దేవా చేశారు. టిడిపి నాయకులు అసత్య ప్రచారాలు మాని వాస్తవ పరిస్థితులు ప్రజలకి తెలియజేసి అభివృద్ధికి సహకరించాలి కానీ గుడివాడ అమర్‌నాథ్ ఉన్నత కి ఆటంకం కలిగించకూడదని హితవు పలికారు.

మెడికల్ కాలేజ్ నిర్మాణం ఆపేయాలని అనుకోవటం మీ రాజకీయ దుర్బుద్ధికి నిదర్శన మన్నారు.

మీకు చేతనైతే అభివృద్ధిలో భాగస్వాములు కావాలి కానీ, ఇలా ప్రజలకు మంచి జరిగే కార్యక్రమములకు అడ్డు పడితే మరలా రెండవసారి కూడా ప్రజలు బుద్ధి చెబుతారంటూ మండిపడ్డారు. తెలుగు తమ్ముళ్లు గాని, వారికి సహకరించే వ్యక్తులు అరిచేతితో అభివృద్ధిని అడ్డుకోవాలని చూసినా, అనకాపల్లి కి మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రావటం తథ్యమని ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు.

పెంచిన ఇంటి పన్నులు రద్దు చేయాలంటూ

'నిరసన దీక్ష'

విశాఖపట్నం : విఏఆర్‌డబ్లూఏ సిఐటియు జగదాంబ జోన్ ఆధ్వర్యంలో పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ గుడి జంక్షన్ వద్ద ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పన్నుల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షను ఉద్దేశించి విఏఆర్‌డబ్లూఏ విశాఖ జనరల్ సెక్రెటరీ గణేష్ గారు మాట్లాడుతూ అద్దె విలువ ఆధారంగా ఉన్న పన్ను విధానాన్ని రద్దు చేసి ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను వేయడం వల్ల ప్రజలపై విపరీతంగా పన్నుల భారం పెరుగుతుందని ఇది ఐదు నుండి పది రెట్లు పెరిగే అవకాశం ఉందని పైగా ఈ పన్నుల భారం ప్రతి సంవత్సరం రెట్టింపు అవుతూనే ఉంటుందని తెలియజేశారు. ఇప్పటికే కరోనాతో, పెరిగిన పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ఇటువంటి భారాలు వేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు రూపాయికే కిలో బియ్యం ఇచ్చే ప్రభుత్వం 120 రూపాయలు చెత్త పైన పన్ను వేయడం అర్థరహితమని పేర్కొన్నారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు వై రాజు గారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. ప్రజలకు ఆదాయాలు సమకూర్చే మార్గాలు వెతకాల్సింది పోయి ఉద్యోగాలు కల్పించాల్సింది పోయి తిరిగి ప్రజల పైన పన్నుల రూపంలో భారాలు వేసేందుకే అయితే అసలు ఈ ప్రభుత్వాలను ఎన్నుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అంబానీ అదాని లాంటి కార్పొరేట్ల ఆస్తులను పెంచేందుకు తప్ప ఈ ప్రభుత్వాలు మరెందుకు ఉపయోగపడేలా కనిపించడం లేదని అన్నారు. పెంచిన పన్నులను రద్దు చేయకుంటే ఈ ప్రభుత్వాలు ప్రజా పోరాటాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు నరసింగ రావు, సిఐటియు నగర కార్యదర్శి సుబ్బారావు, %ఱామీ=ఖ% నాయకులు కే సంతోష్ కుమార్, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు 22 నుండి ఆగస్టు 11 వరకు శిక్షణ

- సర్పంచ్ అధికారాలు, విధులు పై అవగాహన
- పంచాయతీ రాజ్ వ్యవస్థ చట్టాలు పై అవగాహన కార్యక్రమం
- నర్సీపట్నం లో డివిజన్ స్థాయి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు
- నర్సీపట్నం లో డివిజన్ స్థాయి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు

విశాఖ జిల్లా (నర్సీపట్నం) : డివిజన్లో ఉన్న 13 మండలాల్లో సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డివిజనల్ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీషారాణి వెల్లడించారు. మంగళవారం డియల్పిఓ కార్యాలయం లో విలేకరులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 22 నుండి వచ్చే నెల 11 వరకు సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమానికై ప్రత్యేకంగా శిక్షణ పొందిన అధికారులు అవగాహన కల్పిస్తారన్నారు. ప్రతిరోజు రెండు మండలాల్లో ఉన్న సర్పంచులు హాజరవుతారన్నారు. నర్సీపట్నం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ పక్కన ఉన్న "గిరిజన సంక్షేమ వసతి గృహం"లో ఈ శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. వారి యొక్క అధికారాలు, పరిపాలన వ్యవహారం పై అవగాహన, సంక్షేమ పథకాలు అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, మిల్క్ చిల్లింగ్ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం వంటి వాటిపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఖచ్చితంగా పారిశుధ్య నిర్వహణ వంటి వాటిపై అనునిత్యం పర్యవేక్షణ ఖచ్చితంగా ఉంటా యన్నారు. ఈ కార్యక్రమానికి 13 మండలాలకు సంబంధించి సర్పంచులకు నర్సీపట్నం కేంద్రంలోని శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని సర్పంచులు అందరూ వినియోగించుకోవాలని కోరుతున్నామని తెలిపారు. సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమానికై ప్రత్యేకంగా శిక్షణ పొందిన అధికారులు అవగాహన కల్పిస్తారన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ చట్టాలు పై అవగాహన కార్యక్రమం ఉంటుంది అన్నారు.సర్పంచ్ అధికారాలు, విధులు పై అవగాహన కార్యక్రమం ఉంటుంది అన్నారు.ప్రతిరోజు రెండు మండలాల్లో ఉన్న సర్పంచులు హాజరవుతారన్నారు. రెండు రోజులపాటు ప్రతి సర్పంచ్ కు అవగాహన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి యొక్క అధికారాలు, పరిపాలన వ్యవహారం పై అవగాహన, సంక్షేమ పథకాలు అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, మిల్క్ చిల్లింగ్ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం వంటి వాటిపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఖచ్చితంగా పారిశుధ్య నిర్వహణ వంటి వాటిపై అనునిత్యం పర్యవేక్షణ ఖచ్చితంగా ఉంటా యన్నారు.

ఈ కార్యక్రమానికి 13 మండలాలకు సంబంధించి సర్పంచులకు నర్సీపట్నం కేంద్రంలోని శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని సర్పంచులు అందరూ వినియోగించుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

బొండం లో విద్యాబోధన

అరకులోయ : మండలంలోని బొండం పంచాయితీ బొండం గ్రామంలో గల ఎంపిపి పాఠశాలలో మంగళవారం పరిసర ప్రాంతంలో గల రెసిడెన్షియల్ గురుకులం పాఠశాలలో విద్యాన బ్యాషించే విదర్థిని విద్యార్థులకు విదబోధన నిర్వహించడం చాలా మంచి కార్యక్రమం కోవిడ్ కారణ్ణంగా విద్యార్థులు వేరే ఆలోచను బ్బానీషా కాకుండా గురుకులం యాజమాన్యం మంచి ఆలోచన నిర్ణయం చేసిందనీ పలూరు విద్యార్థుల తల్లి తండ్రులు వాపో తున్నారు.

ప్రతి విద్యార్థి లూ ఈ అవకాశం వినియోగించు కోవాలని వాపోతున్నారు.

అనుమతులు లేకుండా డెవలప్ చేసిన అనధికార లే అవుట్లను
సమగ్ర సమాచారం సేకరించాలి

డివిజనల్ లెవెల్ లే అవుట్స్ విజిలెన్స్ టీం లీడర్ ఎం.ప్రేమసాగర్

భీమునిపట్నం : మెట్రో వాయిస్ ప్రతినిధి భీమిలి మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీ ల పరిధిలో నేటి వరకు అభివృద్ధి పరచిన అధికార అనధికార లే అవుట్ల సమగ్ర వివరాలు ఒక వారం రోజుల్లో సేకరించి అందజేయాలని డివిజనల్ లెవెల్ లే అవుట్స్ విజిలెన్స్ టీం లీడర్ ఎం ప్రేమ సాగర్ కార్యదర్సు లను ఆదేశించారు. ముఖ్యంగా పంచాయతీ నీ కానీ విఎంఆర్‌డిఎ అనుమతులు గాని లేకుండా డేవల్ ప్ చేసిన అనధికార లే అవుట్లు సమగ్ర సమాచారం సేకరించాలని ఇక పై ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్ లు ఎవరైనా అభివృద్ధి చేస్తే సచివాలయం సిబ్బంది సహకారం తో అడ్డు కోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పి.వెంకట రమణ, ఇఓ (పిఆర్ అండ్ ఆర్‌డి) జి.అప్పలరాజు, మండలం లో గల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్సై అజయ్ బాబు ఆధ్వర్యంలో
దిశ యాప్ పై అవగాహన సదస్సు

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఎమ్. రవీంద్రనాథ్ బాబు ఐ.పి.యస్ వారి యొక్క ఆదేశాలపై పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అరిటకుల.శ్రీనివాసరావు. ప్రత్తిపాడు ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఉత్తర్వులు మేరకు మంగళవారం అన్నవరం ఎస్సై అజయ్‌బాబు మరియు గ్రామ పెద్దలు, మహిళలు/బాలికలపై జరుగుతున్న అఘా యిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రయో గించే సాధనం దిశ యాప్ ని గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మహిళా పోలీసులు మహిళా మరియు మహిళా మిత్ర సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశ యాప్ వల్ల కలిగే ఉపయోగాలు గురించి వార్డు మహిళా పోలీసులు గ్రామ మహిళా పోలీసులు ప్రతి ఒక్కరికి కూడా అవగాహన కల్పించి మహిళలు బాలికల యొక్క ఆండ్రాయిడ్ ఫోన్ లో దిశ యాప్ డౌన్లోడ్ చేసి లాగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు ను మహిళా పోలీస్ సిబ్బంది దిశ యాప్ ఉపయోగాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ద్వారా అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై అజయ్ బాబు బంగారయ్యపేట గ్రామం మహిళలతో వారి యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో లో దిశ యాప్ డౌన్లోడ్ కార్యక్రమం గురించి వివరించారు.

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది

గాజువాక : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, మోసపూరితమైన జాబ్ క్యాలెండర్ ను వైకాపా ప్రభుత్వం విడుదల చేసి యువతను మోసం చేస్తుందని జనసేన నాయకు రాలు రేయ్యి రత్న రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన జాబ్ క్యాలెండర్ లో నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ కోసం విషయమే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు....

మంగళవారం విశాఖపట్నం కంచరపాలెం ఎంప్లాయిమెంట్ ఆఫీస్ లో గాజువాక ఇంచార్జి కోన తాతారావు సూచనల మేరకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్ళడానికి సిద్ధం అయినపుడు న్యూపోర్ట్ ఎస్సై శ్రీనివాసరావు ఐపీసీ సెక్షన్ 151 సిఆర్‌పిసి కింద హౌస్ అరెస్ట్ చేసి మెమో ఇచ్చి వెళ్ళనివకుండా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధమైన దుష్ట చర్యలకు పాల్పడడం సమంజసం కాదు అని అలాగే రాష్ట్రం లో శాంతి భద్రతలు కరువు అయ్యాయి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న మమ్మలిని ఈ విధంగా అరెస్టు లు చేయడం మీకు సమంజసమా అని రెయ్యి రత్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యువతను రెచ్చగొట్టే విధంగా అరెస్ట్ లు చేస్తే రేపు రానున్న రోజుల్లో జనసేన మరింత ఉధృత పోరాటంతో ముందుకు వెళుతుందని హెచ్చరించారు.

మృతుని పట్ల మానవత్వం చాటుకున్న
పరవాడ పోలీసు సిబ్బంది

పరవాడ : ఇటీవలే సముద్రంలో ఈతకు వెళ్ళి చినగంట్యాడకు చెందిన అయ్యబాబు మృతి చెందాడు. ఈయన మృతుదేహాన్ని పరవాడ సిఐ ఉమా మహేశ్వరావు అధ్వర్యంలో మోసుకువెళ్ళి అయన పట్ల పరవాడ పోలీసు సిబ్బంది మానవత్వం చాటు కున్నారు. అనంతరము మృత దేహాన్ని అనకాపల్లిలో గల ఎన్టీఆర్ ఆస్పత్రికి తరిలించారు. ఈఘటనపై పరవాడ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసు అన్నవి కర్షక గుండెకాదు మంచి మనిస్సుకూడ అనీ మరోమారు నిరూపించుకున్నారు.

దేవాలయాలు, అటవీ ప్రాంతాలను పర్యాటక సర్క్యూట్ పరిధిలో అభివృద్ధి చేస్తాం

- పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా ప్రభుత్వం పర్యాటక శాఖకు స్థలం కేటాయించింది
- గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహకాలకు 4 కోట్లు కేటాయించాం.
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అమరావతి : దేశీయ పర్యాటకులనే కాకుండా ఇతర దేశాల పర్యాటకులను కూడా ఆకర్షించే విధంగా రాష్ట్ర పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పర్యాటకం, సాంస్కృతికం, యువజన, క్రీడా శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన చాంబరులో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.దేవాలయాలు, అటవీ ప్రాంతాలను కలుపుతూ రాష్ట్రంలోని 13 జిల్లాలను నాలుగు సర్క్యూట్ లుగా (రాయలసీమ, విజయవాడ, గోదావరీ, ఉత్తరాంధ్ర) పర్యాటక ప్యాకేజిలు పెట్టాలని నిర్ణయించామని అన్నారు. రాయలసీమలో తలకోన, హార్సీ హిల్స్, తిరుపతి.. కృష్ణా,గుంటూరు పరిధిలో భవానీ ఐలెండ్, దుర్గమ్మ దేవాలయం, బౌద్ధరామాలు, గోదావరి పరిధిలో అన్నవరం, పాపికొండలు, దిండి ప్రాంతంలో బోటింగ్, ఉత్తరాంధ్రలో పాడేరు, అరుకు, సింహాచలం, అరసవిల్లి, శ్రీకూర్మం ప్రాంతాలను పర్యాటక సర్క్యూట్ పరిధిలో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిపై పర్యాటకులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 13 పర్యాటక ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. విశాఖలో బీచ్ ల నిర్మాణం, కృష్ణా గోదావరి నదీ పర్యాటకాన్ని స్థానిక అంశాల ఆధారంగా పర్యాటకలకు ప్యాకేజీలను అందిస్తామన్నారు. విశాఖ ప్రాంతంలోని ఎర్రమట్టి దిబ్బలు ప్రాంతాన్ని పర్యాటకాన్ని.. అభివృద్ధి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా ప్రభుత్వం పర్యాటక శాఖకు స్థలం కేటాయించిందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహకాలు అందించేందుకు 4 కోట్లు కేటాయించామన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో రాష్ట్రంలో పదిహేను ప్రాంతాల్లో క్రీడా కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు.. ఖేల్ ఇండియా పథకం క్రింద విశాఖపట్నం, కడప, తూర్పు గోదావరి జిల్లాలో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపిస్తున్నామన్నారు. ఈ ఏడాది వై.ఎస్.ఆర్. క్రీడా పురస్కారాలు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కేటాయించామన్నారు. స్పోర్ట్సు కోటా క్రింద జిల్లాల వారీగా ఎన్ని ఖాళీలను పరిశీలించి స్పోర్ట్సు కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

థర్డ్ వేవ్ లేకపోతే.. కోవిడ్ జాగ్రత్తలతో గతంలో మాదిరిగానే టూరిజం ఫెస్టివల్స్, ఆగస్టు నుంచి ప్రతి నెలా కనీసం రెండు యువజన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా.రజత్ భార్గవ్, ఏపీ పర్యాటక సంస్థ సి.ఇ.ఓ. ఎస్.సత్యనారాయణ, ఏపీటీడీసీ ఈడీ మాల్ రెడ్డి.. ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సత్యదేవుడ్ని దర్శించుకున్న
మంత్రి కన్నబాబు దంపతులు

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్న వరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని మంగళవారం తొలి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కురసాల.కన్నబాబు దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అనంతరం ఆలయ అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును,జాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు, ఆలయ ఏఈవో దామెర కృష్ణారావు,ఆలయ సూపరిం టెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,గంటా.విష్ణు,ఆర్జె భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తొలిగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
పెందుర్తి టీడీపీ ఇంఛార్జి బండారు డిమాండ్

పరవాడ : ఎన్టీపిసి సింహాద్రి యాజమాన్యం మరియు కాంట్రాక్టర్లు ఒక ప్రజా ప్రతి నిధి కలిపి స్థానికంగా భూములు కోల్పోయిఎన్టిపిసి లోపల కాంట్రాక్ట్ పని చేసు కుంటున్న వారిని తొలిగించి ఆ ఉద్యోగాలు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి టిడిపి ఇంచార్జి బండారు అప్పలనాయుడు అన్నారు. దీన్ని అయన తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. మంత్రి అఫ్ పవర్ గవర్నమెంట్ అఫ్ ఇండియా అర్ కె సింగ్ దీనిమీద స్పందించి స్థానికులుకు న్యాయం చేయాలిఅని బండారు అప్పలనాయుడు కొరారు.ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి తెలుగుదేశం పార్టి (టిడిపి) ఎమ్ పిలు ల సహాయం కూడా కోరడం జరిగింది అన్నారు. తొందర్లోనే ఎన్టిపిసి సింహాద్రి లో జరుగుతున్నా అగడాలపై ఢిల్లీ వెళ్లి లిఖితపూర్వకంగా కంప్లైంట్ చెయ్య బోతున్నాను అన్నారు. స్థానికులకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం సాగుతుంది అన్నారు. స్థానికుల పొట్ట కొట్టి దళారులు కోట్లు చేసుకుంటానంటే చూస్తూ ఊరుకోం అని బండారుఅప్పలనాయుడు తెలిపారు.

ఎన్టీపీసీ యాజమాన్యం స్పందించి తొలిగించిన కార్మికులును వెంటనే విధుల్లోకి తీసు కోవాలి అని ఈ సందర్భంగా బండారు కొరారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్ టియుసి అధ్యక్షుడు రొంగలి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళుగా

సీఎం జగన్ మోహన్ రెడ్డి ముందుకు వెళుతున్నారు

శాసన సభాపతి తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం : అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళుగా చేసుకుని జగన్ మోహన్ రెడ్డి ముందుకు వెళుతున్నారని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. జగనన్న పచ్చ తోరణం (హరిత వన హారం) కార్యక్రమంలో భాగంగా పొందూరు మండలం కొంచాడ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో శాసన సభాపతి తమ్మినేని సీతారాం మంగళ వారం పాల్గొన్నారు.తాడివలస గ్రామంలో రూ.23 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఎరువులు, పురుగు మందులకు మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లవలసిన అవసరం లేదన్నారు. మీ ఊర్లోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఆ కేంద్రంలోనే ఎరువులు, పురుగు మందులను పంపిణీ చేయడం జరుగతుందన్నారు. రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళుగా చేసుకుని జగన్ మోహన్ రెడ్డి ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తమ్మినేని చిరంజీవి నాగ్, పప్పల వెంకటరమణ, జడ్పిటిసి అభ్యర్థి లోలుగు కాంతారావు, లోలుగు శ్రీరాములు నాయుడు, గంట్యాడ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

కేకే రాజుకు శుభాకాంక్షలు తెలియజేసిన ద్రోణంరాజు శ్రీవాస్తవ

సీతమ్మధార : నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు ని సీతమ్మధార వైకాపా నార్త్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసిన దివంగత మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ తనయుడు ద్రోణంరాజు శ్రీవాస్తవ అనంతరం కే కే రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, కాళ్ళ సూర్యప్రకాష్, జగ్గూపిల్లి అప్పలరాజు, చిన్నశ్రీను పాల్గొన్నారు.

త్వరలో ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తాం

నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ : త్వరలో ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు.

నర్సీపట్నం కేడిపేట రోడ్డు మార్గంలో ఆరిలోవ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు చేయడానికి అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని మంగళవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ అధికారులు నుంచి అనుమతులు మంజూరు చేయించి రెవెన్యూ అధికారుల నుంచి ఐదెకరాల భూమి ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామన్నారు. 20 సంవత్సరాల నుంచి ఈ ప్రాంత వాసులు ఎదురు చూస్తున్న ఈ రోడ్డుకు అనుమతులు మంజూరు కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు చిటికెల భాస్కర్ నాయుడు, సుర్ల గిరిబాబు, సర్పంచ్‌లు, ఆర్‌అండ్‌బి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పల్లా చిన్న తల్లికి అభినందనల వెల్లువ

గాజువాక : 87 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం నుంచి జిల్లా కో - ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్పర్సన్ గా పల్లా చిన్నతల్లి ఎన్నికైన సందర్భంగా పల్లా చిన్న తల్లి దంపతులను ఘనంగా సన్మానం చేయటం జరిగింది. శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీను, ఎస్ ఈశ్వర్రావు, అప్పుడు, గిరాడ అప్పన్న, గుంట్ల శ్రీను, జె. విజయకుమార్, గాలి ఆనంద్, జాజుల శ్రీను, తదితరులు పలుగున్నారు.

విశాఖ ఉక్కు నిర్వాసితుల సంఘం నాయకులతో

కెఎన్ఆర్ ఢిల్లీకి పయనం

గాజువాక : ఉక్కు నిర్వాసితుల విన్నపం, గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు తదితర నాయకుల విన్నపం మేరకు ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.వి.ఎన్ మాధవ్ నేతృత్వం లో బుధవారం సాయంత్రం డిల్లీకి ఉక్కు నిర్వాసితుల కమిటీ సభ్యులను తీసుకొని వెల్లనున్నట్లు కెఎన్ఆర్ తెలిపారు. ఈ సందర్భంగా

కే.ఎన్.ఆర్ మాట్లా డుతూ గతంలో స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి వర్యులు అటల్ బిహారి వాజపాయ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు 1333 కోట్ల రూపాయలు అప్పులను ఈక్వటిగా మార్చి టర్న్ అరౌండ్ చేసి ప్లాంట్ కు ఊపిరి పోసారని, అదే విదంగా ప్రస్తుతం కష్టాలలో ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఇప్పుడు కూడ బీజేపి ప్రభుత్వం మాత్రమే కాపాడ గలదని,ఆ దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆలోచన చేయాలని కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కోరతామని తెలి పారు. నిర్వాశితులకు గత ప్రభుత్వాలు 40 ఏళ్లుగా తీవ్ర అన్యాయం చేసారని, ఉద్యోగం ఇవ్వలేని యెడల మిగిలిన ఆర్ కార్డు దారులకు స్థలం లేదా నగదు నష్టపరిహారంగా ఇవ్వాలని కోరుతూ

ఉక్కు నిర్వాసిత ఐక్య సమితి ఇచ్చిన వినతి పత్రం మేరకు ,బీజేపీ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీవీఎన్ మాధవ్ నాయకత్వం లో....

5 మంది నిర్వాశిత నాయకులను ఈ నెల22,23 తేదీలలో డిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్లు కే.ఎన్.ఆర్ చెప్పారు.

నిరుద్యోగ యువతకి అండగా ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీలను జాబ్ క్యాలెండర్లోని చేర్చాలని ఇందుకుగాను వినతిపత్రాన్ని ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ కి అందజేయాలని మన జనసేన పార్టీ అధినాయకులు అయిన పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు జనసైనికులు ఎంప్లాయిమెంట్ ఆఫీస్ దగ్గరికి వెళ్లినందుకు జన సైనికులకు జనసేన నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన దృశ్యం ..

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నిరుద్యోగులకు అండగా విశాఖ ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి పోలీసుల అడ్డంకులను ఎదుర్కొనివెళ్లి వినతిపత్రం అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, జనసేనవీర మహిళలు నాయకులు జనసైనికులు.

అది నియంతృత్వ పోకడే

నాదెండ్ల మనోహర్

అమరావతి: ఏపీలోని నిరుద్యోగ యువతకు జనసేన బాసటగా నిలిస్తే గృహనిర్బంధాలు చేస్తారా? అని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపా నయవంచనకు పాల్పడిందని ఆరోపించారు. మోసపోయిన బాధితులకు జనసేన బాసటగా నిలిస్తే సీఎం ఇబ్బంది పడుతున్నారని మనోహర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోసం ఆయా జిల్లాల ఉపాధి అధికారులకు వినతి పత్రం ఇవ్వాలని జనసేన చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న జనసేన నాయకులు, జన సైనికులను నిన్న రాత్రి నుంచి గృహ నిర్బంధాల్లో ఉంచడం అప్రజాస్వామికం అని మనోహర్ అన్నారు. ''ప్రజాస్వామ్యంలో వినతిపత్రాలు ఇవ్వడం పౌరులకు, వారి పక్షాన నిలిచేవారికి ఉన్న హక్కు. దీన్ని అడ్డుకోవడం కచ్చితంగా నియంతృత్వ పోకడే అవుతుంది. సీఎం ఇచ్చిన హామీని గుర్తు చేసి అమలు చేయమంటే ఇబ్బంది కలుగుతోందా?ప్రభుత్వం ఎంతగా కట్టడి చేసినా జనసేన పార్టీ నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తుంది'' అని మనోహర్ అన్నారు.

విశాఖలో ఉపాధి కార్యాలయ ముట్టడికి యత్నం

ఊర్వశి జంక్షన్ రోడ్డుపై బైఠాయించిన జన సైనికులు

విశాఖ సిటీ : ఏపీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను రద్దు చేసి కొత్త క్యాలెండర్‌ను ప్రకటించాలని జనసేన నిరసన కార్యక్రమం చేపట్టింది . ఈ మేరకు జనసేన రాష్ట్ర డాక్టర్స్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు ఆధ్వర్యంలో జిల్లా నాయకులను కార్యాలయం లోకి అనుమతించడం తో వారు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఉపాధి అధికారులకు వినతిపత్రంజనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఇవ్వాలని నిర్ణయించిన జనసేన అందులో భాగంగా విశాఖలో ఉపాధి కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించేందుకు యత్నం చెయ్యడంతో మార్గం మధ్యలోనే పోలీసులు అరెస్ట్ చేసి ఫిఫ్త్ టౌన్ కి తరలించారు . ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పద్దతిలో యువతకు ఉపాధి కల్పించాలని అధికారులను కలిసేందుకు వెళ్తున్న జనసైనికులను అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. జగన్ మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల యాభై వేల ఉద్యాగాలు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. అనంతరం జనసేన నాయకులు శివశంకర్, కోన తాతారావు, సుందరపు విజయ్ కుమార్, ఉషాకిరణ్ తదితరులు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టరు. ఈ సందర్భంగా కొంతమంది

ఉక్కు నిర్వాసితుల సంఘం నాయకులతో ఢిల్లీకి పయనమైన బీజేపి ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్

విశాఖసిటీ : ఉక్కు నిర్వాసితుల విన్నపం మరియు గాజువాక నియోజకవర్గ బీజేపి నాయకుల విన్నపం మేరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.వి.ఎన్ మాధవ్ నేతృత్వం లో బుధవారం తేది 21-7-2021 న సాయంత్రం డిల్లీకి ఉక్కు నిర్వాసితుల కమిటీ సభ్యులను తీసుకొని వెళ్లి కేంద్ర మంత్రులను కలసి ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ వినపత్రం సమర్పింస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్.ఎల్.సి మాధవ్ మాట్లాడుతూ గతంలో మాజీ ప్రదాని అటల్ బీహారీ వాజ్ పయ్ ప్రదాన మంత్రిగా వున్నపుడు 1333 కోట్లు యిచ్చి ఉక్కు కర్మాగారాన్ని ఆదుకోవడం జరిగిందని , ఇప్పుడు కూడ చివరి నిర్వాశితుని వరకు బీజేపి ప్రభుత్వం నరేంద్ర మోదీ వలనే న్యాయం జరుగుతుందని చెప్పారు.

విశాఖ జిల్లా తహశీల్దార్ కార్యాలయాల్లో ఏసిబి దాడులు .. !

విశాఖ క్రైమ్ : విశాఖ జిల్లా పలు తహశీల్దార్ కార్యాలయాల్లో ఏసిబి అదికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈమేరకు సీతమ్మధార తహశీల్దార్ కార్యలయం , అచ్చుతపురం తహశీల్దార్ కార్యాలయాల్లో సైతం పలు రికార్డులు తనిఖీ లు చేపట్టినట్లు సమాచారం. అయితే తహశీల్దార్ కార్యాలయాల్లో ఏసిబి అదికారులు ఆకస్మిక దాడులు నిర్వహించటం వెనుక కారణాలు తెలియాల్సి ఉంది .

పుత్రోత్సాహంతో శుభాకాంక్షలు తెలియజేసిన కే.కే.రాజు తల్లిదండ్రులు



సీతమ్మధార : పుత్రుడు జన్మించినపుడు కంటే ఆ పుత్రుడు ప్రయోజకుడై జనాదరణ పొందినప్పుడే ఆ తల్లిదండ్రులకు ఎంతో సంతోషం కలుగుతుంది. అలాంటి సందర్భమే ఇప్పుడు మన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న కే.కే.రాజు కు దక్కింది. నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కే.కే.రాజు తల్లిదండ్రులు కోదండరామరాజు, అచ్యుతం లు ఆనందంతో మంగళవారం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

రాజశ్యామల ఆలయానికి వెండి మెట్లు

పెందుర్తి : రాజశ్యామల ఆలయానికి వెండి మెట్లు విశాఖ శ్రీ శారదాపీఠం అధిష్టాన దేవత శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి ఓ భక్తుడు మొక్కు తీర్చుకున్నాడు. 28 కిలోల వెండితో మెట్లు చేయించి ఆలయానికి అందించాడు. వీటిని మంగళవారం ఉదయం ఆలయ మెట్లకు తొడిగారు. హైదరాబాద్ కు చెందిన జి. సురేష్ కుమార్ రెడ్డి అనే వ్యాపారవేత్త వెండి మెట్లను అందించారు. వ్యాపారంలో లాభాలు వస్తే రాజశ్యామల అమ్మవారి ఆలయానికి వెండి మెట్లు బహూకరిస్తానని గతంలో మొక్కుకున్నారు. వ్యాపారం లాభించడంతో జి. సురేష్ కుమార్ రెడ్డి తన మొక్కును తీర్చుకున్నారు.

మొత్తం 28, 045 కిలోల వెండితో మూడు మెట్లను ఆయన తయారు చేయించారు. సురేష్ కుమార్ రెడ్డి కుటుంబానికి శ్రీ రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర, శ్రీ స్వాత్మానందేంద్ర స్వాములు అలాంక్షించారు. అలాగే మంగళవారం తొలి ఏకాదశి సందర్భంగా అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

రక్తదాన శిబిరాలకు తోడ్పాటు నందించి బ్లడ్ బ్యాంకులకు మద్దతు ఇవ్వండి

విశాఖపట్నం : రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ జిఎస్ రాజు, రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటి ప్రెసిడెంట్ డివి వర్మ, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి పి ఎల్ కె మూర్తి, క్లబ్ డైరెక్టర్, యూత్ సర్వీసెస్ బి శివాజీ, క్లబ్ పూర్వ కార్యదర్శి బి విట్టల్ ప్రసాద్ తదితరులు నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ , న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన కె కె రాజు ను, ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన మల్లా విజయ ప్రసాద్ ను, ఎపి బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్గా నియమితులైన

సీతమరాజు సుధాకర్‌ను మరియు

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ) చైర్‌పర్సన్‌గా నియమితులైన అక్కరమణి విజయ నిర్మలను అభినందించారు. ఈ సందర్భంగా రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదాన శిబిరాలకు తోడ్పాటు నందించి బ్లడ్ బ్యాంకుకు మద్దతు ఇవ్వాలని కలిసిన చైర్మన్‌లను అభ్యర్థించాము దానికి వారు అంగీకరించినందులకు ధన్యవాదములు తెలియ జేస్తున్నాము.

అభివృద్ధి పథంలో రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

శ్రీకాకుళం : రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో ముఖ్యమంత్రి నడిపిస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు అన్నారు. పూండి - పర్లాఖిమిడి రాష్ట్ర హైవే విస్తరణ కార్యక్రమాన్ని పూండి రైల్వే గేట్ వద్ద మంత్రి మంగళ వారం శంఖుస్థాపన చేశారు. రహదారి విస్తరణ కార్యక్రమాన్ని రూ.25 కోట్లతో రహదారులు, భవనాల శాఖ చేపడుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నువ్వలరేవు నుండి టెక్కలి పట్నం వరకు రహదారి విస్తరణ జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని తెలిపారు. అనేక పంచాయతీలు భవనాలు లేక ఉన్నాయని అటువంటి సమయంలో ప్రతి సచివాలయానికి కోటి రూపాయలతో భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి మంజూరు చేసారని ఆయన తెలిపారు. ప్రజల ఫిర్యాదులు స్థానికంగా పరిష్కారానికి కృషి చేయడం అభివృద్ధిలో భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవ అభివృద్ధి అంటే ఏమిటో ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని ఆయన పేర్కొన్నారు. నాడు నేడు పనులు చేపట్టి పాఠశాలల రూపురేఖలు మార్చడం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రామాణిక విద్య జీవితాన్ని మార్చుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా చేరుతున్నారని మంత్రి వివరించారు. రిమ్స్ వైద్య కళాశాల, టెక్కలి జిల్లా ఆసుపత్రి, హరిపురం, పలాస సామాజిక ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక ఆరోగ్య కేంద్రం ఇచ్చామని ఇది అభివృద్ధిలో భాసగమని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన పెద్ద ఎత్తున జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రూ.30 కోట్లతో అక్కుపల్లి రోడ్డు పనులు జరుగుతున్నాయని, మందస మండలంలో మారుమూల ప్రాంతమైన తురసవాడకు కూడా రహదారులు వేశామని మంత్రి చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో రూ.36 కోట్లతో రోడ్లు వేశామని ఆయన చెప్పారు. కాశీబుగ్గ ఫ్లై ఓవర్ పనులు మొదలు పెట్టామని, పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. రహదారి విస్తరణకు సహకారాన్ని అందిస్తున్న వ్యాపారులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నౌపడ వెంకటాపురం రోడ్డుకు త్వరలో శంఖుస్థాపన చేస్తామని, జీడీపిక్కల మద్ధతు ధర సమస్య పరిష్కరించుటకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. తితిలి సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ పూండి - పర్లాఖిమిడి రహదారి విస్తరణ వలన ఈ ప్రాంతం అభివృద్ధి పథకంలోకి వెళుతుందన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం తదితర భవనాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. సంవత్సరం కాలంలో గ్రామాల రూపు రేఖలు మారతాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పారిశ్రామిక, పర్యాటక, మౌళిక సదుపాయాలు గల జిల్లా గా అభివృద్ధి చెందాలని అన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉండరాదని ఆయన స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరూ కరోనా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. మూడవ దశ వ్యాప్తిలో ఉందని గుర్తించాలని, అందరూ మాస్క్ లు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని ఆయన కోరారు. ఆర్ అండ్ బి ఎస్.ఇ కె.కాంతిమతి మాట్లాడుతూ పూండి - పర్లాఖిమిడి రహదారి రాష్ట్ర హైవే గా ఉందన్నారు. ఆఫ్ షోర్ లో రెండు కిలోమీటర్ల మేర ఉండటంతో జలవనరుల శాఖ సమన్వయంతో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ ఛైర్మన్ బల్లా గిరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సతీష్, దువ్వాడ రాంబాబు, సర్పంచులు, అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్



తిరుపతి : తిరుమల శ్రీవారు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మరియు శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను జివిఎంసి (విశాఖపట్నం) డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారీ కండువా కప్పి వేద ఆశీర్వచనం చేయించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా 114 వ వ్యవస్థాపక దినోత్సవం

విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క 114 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని 2021 జూలై 20 న, ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నంలో ఘనంగా ఆనందంతో మరియు ఉత్సాహంతో జరుపుకున్నారు. బ్యాంక్ వార్షికోత్సవం సందర్భంగా, కోవిడ్ 19 యొక్క ముందు జాగ్రత్త చర్యలను అనుసరించి ప్రాంతమంతటా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రీజినల్ మేనేజర్ వై వి ఎస్ కోటేశ్వర రావు మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ యు. బాబుజీ రావు, 1908 నుండి మద్దతు ఇస్తున్న బ్యాంక్ వినియోగదారులకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ సంస్థ యొక్క 113 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, బ్యాంక్ వ్యవస్థాపకులు మహారాజా సయాజిరావ్ గైక్వాడ్ III కి గొప్ప నివాళులు అర్పించడం ద్వారా వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ 1908 జూలై 20 న స్థాపించబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా దేశంలోని ప్రధాన జాతీయ బ్యాంకులలో ఒకటని, బ్యాంక్ అనేక మైలురాళ్లను అధిగమించిందని మరియు దేశ సర్వ అభివృద్ధికి గణనీయంగా దోహదపడిందని తెలియజేయడం జరిగింది. 114 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, బ్యాంక్ విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం వారు మరియు సిటీ బ్రాంచ్ ల సిబ్బంది కలిసి, కాళిమాత ఆలయం (ఆర్ కె బీచ్) నుండి పామ్ బీచ్ రిసార్ట్ విశాఖపట్నం వరకు ఉదయం 6.30 నుండి 7.30 గంటల మధ్య సామాజిక దూరాన్ని పాటిస్తూ మానవ గొలుసును (human chain) నిర్వహించడం జరిగింది. అదనంగా రోటరీ బ్లడ్ బ్యాంక్, ఎ ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్, విశాఖపట్నం, లయన్స్ బ్లడ్ బ్యాంక్, శ్రీకాకుళం వారి సహకారంతో ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం, అనకపల్లె, విజయనగరం, శ్రీకాకుళంలో రక్తదాన శిబిరాలు నిర్వహించ ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com